WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

శుక్రవారం | 03 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 12


# కలెక్టరేట్ విభాగాలను పరిశీలించిన విశాఖ జిల్లా కలెక్టర్



**విశాఖపట్టణం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. అభిషిక్త్ కిశోర్ గురువారం ఉదయం కలెక్టరేట్లోని విభాగాలను పరిశీలించారు. ప్రతి సెక్షన్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను గమనించారు. అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. 24ది7 కంట్రోల్ రూమ్ ను సందర్శించి అక్కడే జరిగే ప్రక్రియను చూశారు. ఎలాంటి అంశాలపై ప్రజల నుంచి ఫోన్లు వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల నమోదు, 2వ పేజీలో





3వ పేజీలో

## ట్రిబ్యునల్ తీర్పును ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- పొరుగు రాష్ట్రంతో నీటి ఒప్పందాలపై కేంద్రం లైన్ క్లియర్
- కూటమి ప్రభుత్వంతోనే నేరడి బ్యారేజీ నిర్మాణం సాధ్యం
- తుది గెజిట్ నోటిఫికేషన్ వెలువడడం హర్షణీయం
- బ్యారేజీ నిర్మాణం పూర్తయితే అదనంగా 2.5 ఎకరాలకు సాగు స్థిరీకరణ
- మాట నిలబెట్టుకున్నాం
- ఎన్నికల హామీ నెరవేర్చాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : మంత్రి అచ్చెన్నాయుడు



2వ పేజీలో

## రాంపురం దోపిడి కేసును గంటల వ్యవధి లో ఛేదించిన క్రైమ్ పోలీస్




2వ పేజీలో

## హత్య కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా కృషి చేసిన అధికారులు, అభినందనలు

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



## ఋషికొండ లో నగర డిపి మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సు

**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం పోలీస్, విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ , జె సి ఐ వైజాగ్ పోర్ట్ సహకారంతో గురువారం సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన మాదకద్రవ్యాల 3వ పేజీలో

# హత్య కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా కృషి చేసిన అధికారులు, అభినందనలు

ఒకటి తరువాయి

**విజయనగరం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా, 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 2025 సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు విజయనగరం పట్టణం, గాజులరేగకు చెందిన కర్నపు సాయి (20 )కు జీవిత ఖైదు, రూ.2,000/-లు జరిమాన విధిస్తూ విజయనగరం డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ఎం.బబితతీర్పు వెల్లడించిన కేసులో క్రియాశీలకంగా పని చేసిన విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎఎస్ఐ జి.అర్జున్, మహిళా కానిస్టేబుల్ టి.లక్ష్మీ లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ - నేరంకు పాల్పడిన వ్యక్తులు, చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎట్టి పరిస్థితుల్లోను శిక్షల నుండి తప్పించుకోకూడదన్నారు. నేరంకు పాల్పడిన నిందితులు న్యాయస్థానాల్లో తప్పనిసరిగా శిక్షింపబడే విధంగా అధికారులు దర్యాప్తు చేపట్టాలని, అందుకు అవసరమైన సాక్షులను విచారణ చేయాలని, సాక్ష్యాధారాలు, సైంటిఫిక్ ఆధారాలను సేకరించాలన్నారు. కేసుల దర్యాప్తులో ఉన్నతాధికారుల సూచనలను, అవసరమైతే న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని, దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో క్రియాశీలకంగా పని చేసిన అధికారులు, సిబ్బందిని తగిన విధంగాప్రోత్సహిస్తామన్నారు. ఇటీవల 2వ పట్టణ పీఎస్ లో నమోదు అయిన హత్య కేసులో నిందితుడు కర్నపు సాయికి జీవిత ఖైదు, జరిమాన విధించే విధంగా 2వ పట్టణ సిఐ మరియు సిబ్బంది ప్రాసిక్యూషన్ విచారణ సమయంలో సమర్ధవంతంగా వ్యవహరించారన్నారు.ఈ కేసులో నిందితుడు కర్నపు సాయికి శిక్షపడే విధంగా న్యాయస్థానంలో సాక్షులను, సైంటిఫిక్ ఆధారాలను 2వ పట్టణ పోలీసులు ప్రవేశ పెట్టడం, ప్రాసిక్యూషన్ విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో విజయనగరం డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ఎం.బబిత నిందితుడికి జీవిత ఖైదు రూ.2,000/ - జరిమాన విధిస్తూ మార్చి 30న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడు శిక్షింపబడే విధంగా సాక్షులకు బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పే విధంగా 2వ పట్టణ పోలీసు స్టేషన్ కోర్టు ఉమెన్ కానిస్టేబుల్ టి.లక్ష్మీ, కేసులో సమర్ధవంతంగా దర్యాప్తు పూర్తి చేసిన 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, దర్యాప్తులో సహకరించిన ఎఎస్సై జి.అర్జున్ లను జిల్లా ఎస్పీ తన కార్యాలయానికి పిలిచి, వారిని అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు.

## వెనుకబడిన తరగతుల గణన కోసం "డెడికేటెడ్ కమిషన్" నోటిఫికేషన్ విడుదల

**పార్వతీపురం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన "డెడికేటెడ్ కమిషన్" తాజాగా అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిషన్, స్థానిక సంస్థల్లో బి.సి. రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు సూచించిన "ట్రిపుల్ టెస్ట్" నిబంధనలకు అనుగుణంగా అధ్యయనం చేపట్టనుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వ్యాప్తి, వారి వెనుకబాటుతనంపై కమిషన్ లోతైన 'ఎంపిరికల్ ఎంక్వైరీ' నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై అవగాహన, ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంఘాలు తమ వద్ద ఉన్న వాస్తవ సమాచారం, గణాంకాలు మరియు వినతిపత్రాలను కమిషన్ కు సమర్పించవచ్చన్నారు. వినతి పత్రాలను ఏప్రిల్ 30 లోగా అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా డెడికేటెడ్ కమిషన్ కార్యాలయం, డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, 1వ అంతస్తు, కోనేరు లక్ష్మయ్య వీధి, మొఘల్‌రాజపురం, విజయవాడ -- 520010 చిరునామాకు లేదా apbcdedicatedcommission2026@gmail.com కు కూడా పంపవచ్చని సూచించారు. అలాగే కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల మధ్య నేరుగా అందజేయ వచ్చని, అయితే వినతులు సమర్పించా లనుకునే వారు కమిషన్ కార్యదర్శి (ఫోన్: 90104 00500) లేదా సంబంధిత అధికారిని (ఫోన్: 79893 44521) సంప్రదించి ముందుగా కమిషన్ సెక్రటరీ డి.చంద్రశేఖర్ రాజు అపాయింట్‌మెంట్ తీసుకోవాల ని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రాంపురం దోపిడి కేసును గంటల వ్యవధి లో ఛేదించిన క్రైమ్ పోలీస్

ఒకటి తరువాయి

**పెందుర్తి , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లా పెందుర్తి మండలంలోని రాంపురంలో జరిగిన దోపిడీ పై ఫిర్యాదు ఉండగా పెందుర్తి క్రైమ్ పోలీసులు గంట వ్యవధిలో ఛేదించారు. సంఘటనకు సంబంధించి ఫిర్యాది బంటు త్రినాథ్ రావు , చినముసిడివాడ పాత వూరి లో నివాసం ఉన్నట్లు, తను లారి డ్రైవర్ గా తన సొంత లారీ ఏపీ 27 టివి 2722 లారీని నడుపుతూ ఉంటానని 2026 మార్చి 31న ఉదయం 08:00 గంటలకు తన లారీ పై లోడ్ తీసుకుని అనకాపల్లి దగ్గర ఉన్న కోడూరు గ్రామానికి వెళ్లి అక్కడ అన్లోడ్ చేసి తిరిగి చినముసిడివాడ లో ఉన్న తన ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో రాత్రి సుమారు 8:00 సమయంలో పినగాడి జంక్షన్ దగ్గరలో ఉన్న రాంపురం పెట్రోల్ బంక్ దాటిన కొంత దూరంలో డీజిల్ అయిపోయి తన లారీ ఆగిపోయిందని వెంటనే తను లారీలో ఉన్న ఖాళీ ఆయిల్ క్యాన్ లు తీసుకొని ఆయిల్ గురించి పెట్రోల్ బంక్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా తన వెనుక రాంపురం జంక్షన్ నుంచి బంకువైపు ఆటోలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తన దగ్గరగా వచ్చి ఆటో ప్రక్కగా ఆపి ఇద్దరు ఆటో లో దిగి తన వద్దకు వచ్చిడబ్బులు ఇవ్వమని అడగగా తన వద్ద లేవని చెప్పినానని సదరు వ్యక్తులు డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించి వారి చేతిలో ఉన్న చేతి కడియాలు మరియు రాళ్లతోనూ తన మొఖం, మోకాళ్ళ పైన బలంగా పిడుగుద్దులు గుద్ది, తల వెనుక భాగాన రాయితో బలంగా కొట్టారని తన తలకు గాయమైనదని ఇంతలో ఒక వ్యక్తి బలంగా వెనుకనుంచి తనను పట్టుకోగా, వేరొక వ్యక్తి తన జేబులో ఉన్న సెల్ ఫోన్ మరియు 600 రూపాయలు నగదు , ఎస్బిఐ ఎటిఎం కార్డు ను బలవంతంగా లాక్కుని తనని కొడుతుండగా, చంపుతారేమో అని భయమేసి అక్కడ నుంచి పారిపోతూ దగ్గర్లో ఉన్న బంక్ వైపు వెళ్లి అక్కడ ఉన్న వ్యక్తులను సహాయం చేయమని , కాపాడమని అడుగగా, అంతట అక్కడ దగ్గరలో ఒక వ్యక్తి సెల్ ఫోన్తో తన బావగారైన నక్కా శ్రీనివాస్ రావు కి ఫోన్ చేయగా, అక్కడకి అందరూ వచ్చేటప్పటికే సదరు ఇద్దరు వ్యక్తులు ఆటో తీసుకొని అక్కడ నుంచి వెళ్ళిపోయారని ఫిర్యాదు చేశారన్నారు. అందించిన ఎస్సై పెందుర్తి పోలీస్ స్టేషన్ గా కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు .జరిపి విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రాత బాగ్చి-ఆదేశాల మేరకు, క్రైమ్ డి ఎస్ పి కె లతా మాధురి, ఇంచార్జ్ ఏసిపి క్రైమ్ ఏ. నరసింహ మూర్తి, పర్యవేక్షణలో వెస్ట్ సబ్ -డివిజన్ క్రైమ్ ఇన్స్‌ఇన్స్పెక్టర్ ఎం,చంద్ర మౌళి అధ్వర్యం లో ఎస్సై. డి.సూరి బాబు పై కేసులో ముద్దాయిలను గుర్తించి వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 300/- రూ, సెల్ ఫోన్, ఏటీఎం కార్డు రికవరీ చేశారు. వాటి విలువ సుమారు5,300/- ఉంటుందనీ. ముద్దాయిలు వెలమల మోహన రావు ( 26)(కులం పోలినాటి వెలమ,కుమ్మరి కాలనీ, నల్లక్వారీ, పెందుర్తి,) పొన్నాడ వెంకటేష్, (19) (కులం కాళింగ,కుమ్మరిపాలెం , నల్లక్వారీ, పెందుర్తి, విశాఖపట్నం , మెయిన్ వీధి, మిర్తి వలస గ్రామం , శ్రీకాకుళం జిల్లా) లను అరెస్టు చేశారు. కేసుల లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఎం. చంద్ర మౌళి , వెస్ట్ సబ్-డివిజన్ క్రైమ్,డి. సూరి బాబు, డి ఎస్ ఐ, పెందుర్తి పి.ఎస్.కే శ్రీనివాస రావు , పెందుర్తి పి.ఎస్. జి.నాగరాజు,పెందుర్తి పి.ఎస్.వీ పెరయ్య నాయుడు , పెందుర్తి పి.ఎస్.పి శాంత కుమార్ ,పెందుర్తి పి.ఎస్.బిదేముడు నాయుడు,పెందుర్తి పి.ఎస్. ఎల్కే తాతా రావు ,పెందుర్తి పి.ఎస్. లను అభినందించారు.

# కలెక్టరేట్ విభాగాలను పరిశీలించిన విశాఖ జిల్లా కలెక్టర్







ఒకటి తరువాయి

రికార్డుల నిర్వహణ, చర్యలపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అక్కడ కొన్ని రకాల సూచనలు చేశారు. కార్యాలయ బోర్డు కాస్త పెద్దదిగా పెట్టాలని, అప్పుడే ప్రజలకు సులభంగా కనిపిస్తుందని చెప్పారు. అనంతరం డీఎస్వో కార్యాలయం, దాని వెనుక కొత్తగా నిర్మిస్తున్న హడ్కో భవనాన్ని, కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్, కలెక్టర్ పేషీని కూడా కలెక్టర్ పరిశీలించారు. సెక్షన్ల పరిశీలన సమయంలో కలెక్టరేట్ కారిడార్లో కనిపించిన వృద్ధులతో మాట్లాడారు. వారి ఫిర్యాదు కాపీలను చూసి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పీజీఆర్ఎస్, ఇతర సెక్షన్ల సందర్శనలో భాగంగా అక్కడున్న అధికారులకు, సిబ్బందికి పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రజలను ఎక్కువ సేపు వెయిట్ చేయించొద్దని, త్వరితగతిన వారికి సమాధానం చెప్పి పంపాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు నిర్ణీత సమయంలోనే పరిష్కారం చూపాలన్నారు. అందరూ బాధ్యతగా వ్యవహరించి, ఎవరి పని వారు చక్కగా చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఇన్చార్జి ఆర్డీవో శేషశైలజ, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి అధికారులు పాల్గొన్నారు

# ఋషికొండ లో నగర డిపి మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సు



**ఒకటి తరువాయి** నిరోధక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్, విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, ముఖ్య అతిథిగా హాజరయి, సదస్సును నడిపించారు. ఇందులో 09 మరియు 10వ తరగతులకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు ?కమిషనర్ బాగ్చీ తన ప్రసంగంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు, మాదకద్రవ్యాలు మానవ మెదడు ప్రత్యుత్పత్తి వ్యవస్థపై చూపే హానికరమైన ప్రభావాలను వివరించారు, వ్యసనం వల్ల ఒక వ్యక్తి కెరీర్ ఎలా నాశనమవుతుంది మరియు కుటుంబ సంబంధాలు ఎలా దెబ్బతింటాయనే విషయాలు తెలియజేశారు, విద్యార్థులను చైతన్యవంతుల ను చేసేందుకు, సీపీ 'ఈగిల్ హెల్ప్‌లైన్' టోల్-ఫ్రీ నంబర్‌ను మరియు తన వ్యక్తిగత ఫోన్ నెంబరు 7995095799 ను పంచుకున్నారు. పోలీసులకు అందించే సమాచారం అత్యంత రహస్యంగా ఉంచబడుతుందని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో చొరవ చూపి, పూర్తి సహకారాన్ని అందించిన సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం శ్రీనివాస్ పావులూరి, డైరెక్టర్ సునీత ఎర్నాగుల, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, ?యువతను విద్యావంతులను చేయడంలో విశాఖపట్నంలో మాదకద్రవ్యాలు లేని సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని కార్యక్రమం నందు పాల్గొన్న సిబ్బంది తెలిపారు




# అమరావతి బిల్లు ఆమోదంపై సంబరాలు



**విశాఖపట్నం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** అమరావతి రాజధాని బిల్లుకు లోక్ సభ సహా రాజ్యసభ ఆమోదం తెలియజేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. బిల్లుకు మద్దతిచ్చిన దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ, ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చారు. అమరావతికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధానికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రజలకు.. రైతుల త్యాగాలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, లొడగల అప్పారావు, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, గరికిన ఎల్లయ్య (కింగ్), చెట్టుపల్లి సన్యాసిరావు, మామిడి దుర్గారావు, కానూరు అచ్యుతరావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, పంచదార్ల శ్రీనివాస్, వాండ్రాసి అప్పలరాజు, బోయి రమాదేవి, పాల్గొన్నారు.



# ట్రిబ్యునల్ తీర్పును ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ఒకటి తరువాయి**

**శ్రీకాకుళం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఒడిశా అభ్యంతరాలను క్లియర్ చేస్తూ నీటి వాటాలను విభజిస్తూ వంశధార రిజర్వాయర్ కు అనుసంధానంగా నేరడి బ్యారేజి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం లైన్ క్లియర్ చేయడంతో ఉత్తరాంధ్ర రైతాంగానికి శుభపరిణామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం అంతరాష్ట్ర నదీజలాల ట్రిబ్యునల్ తుది తీర్పును వెల్లడించడుం రైతాంగానికి ఎంతో ప్రయోజనం అని కూటమి ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు. సహకరించిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఎప్పటి నుంచో నేరడి బ్యారేజీ నిర్మాణం ఓ ప్రతిపాదనగానే ఉందని, పొరుగు రాష్ట్రం అభ్యంతరాలతో సంబంధిత పనులు ఆగిపోయాయని, ఇప్పుడున్న ట్రిబ్యునల్ తీర్పుతో వంశధార నదీ జలాల లభ్యత 115 టీఎంసీలుగా నిర్ధారిస్తూ, అందులో సగం వాటా మనకు అనగా ఆంధ్ర ప్రదేశ్ కు కేటాయిస్తూ నిర్ణయించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాకుండా మరో 2.5 ఎకరాలు సాగు యోగ్యతను పొందనున్నాయని అన్నారు. ఆంధ్రా ఒడిశా రాష్ట్రాల మధ్య ఎన్నో ఏళ్లుగా నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం, కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సంబంధిత విషయాన్ని ప్రభుత్వ పెద్దల దగ్గరకు తీసుకుని వెళ్లి పరిష్కరించడంలో తనదైన చొరవ చూపడం ఆనందంగా ఉందని తెలిపారు,న్యాయపరమైన అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని,. ట్రిబ్యునల్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఉన్నామని వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తి, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు ఆశం మేరకే ఈ సమస్యకు పరిష్కారం లభించిందని గుర్తు చేశారు, ఇరు ప్రాంతాల మధ్య సయోధ్య తీసుకురావడంలో ఎన్డీయే, కూటమి ప్రభుత్వాలు సఫలీకృతం అయ్యాయని మంత్రి ఆనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల పోరాటం గెలిచింది..అమరావతి శాశ్వతంగా నిలిచింది

## అనకాపల్లి జనసేన కార్యాలయం నుండి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**అనకాపల్లి , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** పార్లమెంటు ఉభయ సభలు అమరావతి బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం రాష్ట్ర ప్రజలు, రైతుల విజయం అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలోని జనసేన కార్యాలయం నుండి మహిళలు, యువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూఆంధ్రుల కల అమరావతికి చట్టబద్ధత రావడం పట్ల రాష్ట్ర ప్రజలంతా పండుగ చేసుకుంటున్నారు. ప్రధానంగా అమరావతి ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహిళలకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని విడగొట్టి రాజధాని కూడా లేని పరిస్థితుల్లో శివరామకృష్ణన్ కమిషన్ నివేదిక మేరకు విజయవాడ గుంటూరు మధ్య అమరావతిని రాజధానిగా ప్రకటించాం. చంద్రబాబు గారిపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూములిచ్చారు. దేశ వ్యాప్తంగా పుణ్య నదుల నుంచి నీరు, పుణ్యక్షేత్రాల నుంచి మట్టి తీసుకొచ్చి ప్రధానమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసాం. ఢిల్లీని మించిన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దామని ఆరోజు హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా సచివాలయం అసెంబ్లీ హైకోర్టు సహా అనేక భవనాలను నిర్మించాం. ఫేక్ హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేయాలనుకున్నాడు. సౌత్ ఆఫ్రికా మోడల్ అంటూ వైజాగ్ అమరావతి కర్నూలులో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తానని దగా చేశాడు. ఐదేళ్లు అమరావతిలో రైతుల్ని హింసించాడు. దేవాలయాలకు వెళ్ళే మహిళా రైతులని అవమానించాడు. బూటు కాళ్ళతో మహిళల పొత్తికడుపులో తన్నించాడు. అమరావతి రాజధాని అని కోర్టులు తేల్చి చెప్పినా వినకుండా మూర్ఖంగా ప్రవర్తించాడు. 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి... అమరావతి రాజధాని అని నినదించారు. 151 నుండి 11 కి పడేశారు. తాజాగా అమరావతిపై అసెంబ్లీలో తీర్మానానికి కూడా ఎగ్గొట్టాడు. ఈరోజు పార్లమెంటులో తీర్మానం పెడితే వైసీపీ ఎంపీలతో వాకౌట్ చేయించాడు. అమరావతి అంటే జగన్ రెడ్డికి ఎందుకింత కడుపు మంట.? రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని వికేంద్రీకరిస్తోంది. ఉత్తరాంధ్రలో అర్సలామెట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలను తీసుకొస్తున్నాం. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్, రాయలసీమలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్, హార్టికల్చర్ అభివృద్ధి చేస్తున్నాం. ఐదేళ్లు అమరావతిపై కాల కూట విషం చిమ్మిన జగన్.. నిన్న మావిగన్ అనే కొత్త పేరు చెప్పాడు.. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్నాడు.. ఇప్పుడు మావిగన్ అంటున్నాడు. పిచ్చి మందు పేరు మావిగన్ అయ్యుండచ్చు. అందుకే జగన్ రెడ్డికి ఆ పేరు గుర్తొచ్చి చెప్తున్నాడు. రాష్ట్ర అభివృద్ధి పట్ల విషం చిమ్ముతున్న జగన్ రెడ్డికి వారి పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు ఉండవు. రాబోయే 25 సంవత్సరాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, పి.వి.జి.కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్, బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వర రావు, జనసేన నాయకులు భీమరశెట్టి రాంకీ నాయకులు కార్యకర్తల భారీగా పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు!

- ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు శ్రీరామరక్ష:
- అర్హత కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన!
- పేద విద్యార్థుల భవిష్యత్తుకు పూల బాట!





**అనకాపల్లి/చీడికాడ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై దృష్టి సారించి అప్పులు పాలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామాల్లో పాఠశాలల నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బపాలెం ,దండి సురవరం, అడవిల అగ్రహారం ప్రభుత్వ ప్రాథమిక, ఆదర్శ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో గ్రామాల్లో గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ప్రతి ఇంటికి, పొలాల్లో పనులు చేస్తున్న వారి వద్దకు, ఎంజి రాంజీ పథకం పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా భారీ నమోదు కార్యక్రమం నిర్వహించారు. "ప్రభుత్వ పాఠశాలలే ముద్దు – ప్రైవేట్ పాఠశాలలు వద్దు" అనే నినాదంతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. విద్యార్థులను బడికి పంపే ప్రతి తల్లికి ఆర్థిక భరోసా.సర్వేపల్లి విద్యా మిత్ర విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే అద్భుత కార్యక్రమం.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం,నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన భోజన సౌకర్యం.సాంకేతిక విద్య, డిజిటల్ తరగతులు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన.నిపుణులైన ఉపాధ్యాయులు, అత్యున్నత విద్యార్హతలు కలిగి, కఠినమైన పరీక్షల ద్వారా ఎంపికైన అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి వచ్చాయని గ్రామస్థులకు వివరించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులను తప్పించి, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "అమ్మ నాన్నలారా.. మీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించండి, ఉన్నత ప్రమాణాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10 లక్షల తో ఎర్ర చెరువు అభివృద్ధి : సర్పంచ్ సూర్యనారాయణ



**అనకాపల్లి/ చీడికాడ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** ఆయకట్టు దారులకు సాగునీటి సమస్య పరిష్కరించాలనే లక్ష్యంతో పది లక్షల ఎంజి రాంజీ నిధుల నుండి ఎర్ర చెరువు అభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్ సూర్యనారాయణ తెలిపారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో గల ఎర్ర చెరువు పూర్తిస్థాయి సాగునీరు అందించలేకపోవడంతో ఆయకట్టు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో చెరువు అభివృద్ధి పరిస్థితి సాగునీటి నిలువలు పెరుగుతాయని భావించి అధికారులకు నివేదించడంతో స్పందించిన అధికారులు నిధులు కేటాయించగా చెరువు అభివృద్ధి పనులను గురువారం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. చెరువు పనులు పూర్తయితే రానున్న సీజన్లో రైతులకు పుష్కలంగా సాగు నీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు, గ్రామస్తులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6న అన్నా క్యాంటీన్ ప్రారంభం : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి



**మాడుగుల, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** నిరుపేదలు, కూలీలు మరియు సామాన్య ప్రజల ఆకలి తీర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 'అన్నా క్యాంటీన్' మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 6న ప్రజలకు అందు బాటులోకి రానుంది. ఈ క్యాంటీన్ను మాడుగు ల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అధికారికంగా ఘనంగా ప్రారంభించ నున్నా రు.గతంలో నిలిచిపోయిన అన్నా క్యాంటీన్లను మళ్ళీ పునః ప్రారంభించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవు తున్నాయి. కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన, శుభ్రమైన భోజనాన్ని అందించడం వల్ల పేదలకు, ఇతర ప్రాంతాల నుండి పనుల నిమిత్తం వచ్చే వారికి ఇదిఎంతో ప్రయోజనకరంగా మారుతుం దన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవం తం చేసేందుకు స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అధికార యంత్రాంగం ఇప్పటికేఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి.ఏప్రిల్ 6నఉదయం జరగనున్న ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ మం డలాల నాయకులు భారీసంఖ్యలోప్రజలు పాల్గొననున్నారు.

## జనసేన క్రియాశీల సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**గొలుగొండ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేటకు చెందిన పెదపూడి రాజేష్ ఏడాది క్రితం మృతి చెందాడు. ఇతను జనసేన పార్టీ సభ్యత్వ కలిగి ఉన్నాడు. ఈ మేరకు జనసేన పార్టీ తరఫున రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరైంది. ఈ నేపథ్యంలో గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి చేతుల మీదుగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర సమక్షంలో పెదపూడి రాజేష్ తల్లికి ఈ రూ. 5లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి మాట్లాడుతూ జనసేన క్రియాశీల సభ్యత్వం కలిగి ప్రమాదంలో మరణిస్తే రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తుందని చెప్పారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ పెదపూడి రాజేష్ పార్టీలో ఎంతో కీలకకంగా పని చేశారని గుర్తు చేశారు. ఆ మరణం బాధాకరమని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని చెప్పారు. జనసేన క్రియాశీలక సభ్యులు అనుకోని ప్రమాదాల్లో మరణిస్తే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా ఉంటుందని చెప్పారు. పెదపూడి రాజేష్కు ఇన్సూరెన్స్ అందజేసిన పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాతాళ శివ, యర్రా ప్రసాద్, వాలంటీర్ దుంపలపూడి వంశీ, నాతవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సూరిశేఖర్ పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై కలెక్టరేట్‌లో ఘన సంబరాలు



**అనకాపలి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** అమరావతి రాజధానిగా చట్టబద్ధత పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అమరావతి రాజధానిగా చట్టబద్ధత పొందడం రాష్ట్ర అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ నిర్ణయం ప్రజల ఆశయాలను నెరవేర్చడమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు.గతంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఈ స్థాయికి చేరుకోవడం అందరి కలిసికట్టైన కృషి ఫలితమని అన్నారు. అమరావతి అభివృద్ధి రాష్ట్రానికి ప్రగతిపథంలో మరింత వేగాన్ని తీసుకువస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అందరూ కలిసి ఆనందంగా స్వాగతిస్తూ హర్షాతిరేకంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కూడళ్ల లో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** నగరంలో వాహనాలు రాకపోకలు అధికంగా పెరుగుతున్న దృష్ట్యా పలు కూడళ్ల లో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ు గురువారం ఆయన తూర్పు జోన్ పరిధిలోని విమ్స్ హాస్పిటల్ నుండి విశాఖ వ్యాలీ స్కూల్ జంక్షన్ వరకు మరల హనుమంతు వాక జంక్షన్ వరకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు ముఖ్యంగా నేషనల్ హైవేలో హనుమంతు ఒక జంక్షన్ నుండి విశాఖ వ్యాలీ జంక్షన్ , పరిసర ప్రాంతాలలో వాహనాల రాకపోకలు అధికంగా పెరుగుతున్నం దున విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతున్నందున ఆ ప్రాంతాలలో వాహనాలు,ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జంక్షన్లలో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. శాసనసభ్యుల సూచనలు మేరకు ఆదర్శ నగర్ ఓల్డ్ డైరీ ఫారం జంక్షన్ వద్ద ఇరువైపులా ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో నేషనల్ హైవే అథారిటీ , జీవీఎంసీ సంయుక్తంగా ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధికి కార్యచరణ చేపట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ వారితో మాట్లాడి సంయుక్త కార్యచరణ చేపట్టేందుకు సిద్ధం చేయాలన్నారు. ఆదర్శనగర్ ఇందిరా నగర్ వద్ద హైవే రోడ్డులో కాలువ నిర్మించినట్లయితే రోడ్డు వెడల్పు అవుతుందని అందువలన సర్వీస్ రోడ్డు వెడల్పు పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటుందని అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాలాక్షి నగర్ మొదటి, రెండు రోడ్లను, కైలాసగిరి రోడ్డు తదితర ప్రాంతాలను ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటుకు కావలసిన ప్రణాళికలు యుద్ధం చేయాలని, శాసనసభ్యులు సూచన మేరకు హనుమంతవాక జంక్షన్లో విశాలాక్షి నగర్ వెళ్లే కుడివైపు ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో ఆకర్షణీయంగా గ్రీనరీ , ఫౌంటైన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేటట్లు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం 9 వ వార్డు వెటర్నరీ కాలనీలో పారిశుద్ధ్య పనులను జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించరాదని పిన్ పాయింట్ వారీగా పారిశుద్ధ్య కార్మికులను సర్దుబాటు చేసి ఎప్పటి వ్యర్థాలు అప్పుడే తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు వ్యర్థాల సేకరణకు క్లాప్ వాహనాలు పారిశుద్ధ్య కార్మికులు వస్తున్నారా అని స్థానికులను ఆరా తీశారు. ప్రతిరోజు ఉదయం 5:30 నుండి పారిశుద్ధ్య కార్మికులు విధులలో ఉండాలని, నిత్యం వారి హాజరు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఏఎంఓ హెచ్ బి ప్రసాద్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం..సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**వి. మాడుగుల, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాల్ల పురెడ్డి రాజారామ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీఓ కె. అప్పారావు పర్య వేక్షణలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల అభివృద్ధికి సర్వసభ్య సమావేశం ఒక దిక్సూచి వంటిదన్నారు.

ఈ క్రమంలోనే మండలంలోని అన్ని రంగాల ప్రతినిధులను, వివిధ వర్గాల వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం కనుగొనడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అన్ని రంగాల వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు పాల్గొని తమ ప్రాంతాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# ఆర్టిఐ యాక్ట్ బోర్డు లేని ఎంపిడివో కార్యాలయం..మండి పడుతున్న పౌర సమాజం




**భీమునిపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్ టి ఐ బోర్డు లేకపోవడం తో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ కర్రోతు రాము తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పెంపొందించడానికి తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం - 2005 అమలులో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని అన్నారు. చట్టం అమల్లోకి వచ్చి 21 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, నేటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస సమాచారం కూడా ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయం నిలుస్తోందని అన్నారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ వద్ద ఉన్న సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు తెలపల్సిన అవసరం ఉందన్నారు. కార్యాలయానికి వచ్చే సాధారణ ప్రజలు సమాచారం కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం ఆర్ టి ఐ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేజీబీవీల్లో ప్రవేశాల గడువు పొడిగింపు..ఈనెల 10 వరకు అవకాశం




**ఆనందపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల కోసం బాలికల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు.

ఇంతకుముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల స్వీకరణ గడువు బుధవారంతో ముగియగా, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ మరియు 11వ తరగతులలో ప్రవేశాలు కల్పించడంతో పాటు, 7, 8, 9, 10, 12వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హత కలిగిన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.అనాథ బాలికలు, బడిబయట ఉన్న వారు, చదువు మధ్యలో విరమించిన విద్యార్థినులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించి మరిన్ని వివరాలు లేదా సందేహాలు ఉంటే 79933 29115, 70750 399905 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా ఆలయ పునర్నిర్మాణం..దాతల ఉదారత

**మాడుగుల, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** మాడుగుల మండలం ఎం. కృష్ణాపురం గ్రామంలో వెలిసిన పురాతన అమరలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఇటీవల వెలుగుచూసిన ఈ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలు నడుం బిగించగా, పలువురు దాతలు తమ వంతు సహకారాన్ని అందించి ఆలయ పునర్నిర్మాణానికి తోడ్పడ్డారు. ప్రధాన శివాలయంతో పాటు ఆలయ ప్రాంగణంలో పార్వతి దేవి, వినాయకుడికి ప్రత్యేక ఉపాలయాలను నిర్మించి, విగ్రహ ప్రతిష్ఠాపనను అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శివాలయ శిఖరానికి కలశ ప్రతిష్ఠాపన కూడా జరగడంతో గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసింది. ఈ ఆలయ నిర్మాణ కార్యక్రమాల్లో కుదర మాణిక్యం దంపతులు ప్రధాన పాత్ర పోషించి ఆలయాల నిర్మాణానికి సహకరించారు. రావాలా సతీష్ దంపతులు పార్వతి దేవి విగ్రహాన్ని, వద్దాది గణేష్ భూపతి దేవ్ దంపతులు వినాయకుని విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. ప్రధాన శివాలయ శిఖర కలశాన్ని శ్రీనాథ్ సతీష్ దంపతులు అందజేయగా, పార్వతి దేవి మరియు వినాయక ఉపాలయాలకు శనివాడ నాయుడు కలశాలను సమర్పించారు.

## గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు 10 ఏళ్ల కఠిన జైలు శిక్ష : చోడవరం కోర్టు సంచలన తీర్పు



**అనకాపల్లి / చీడికాడ , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన భారీ గంజాయి రవాణా కేసులో చోడవరంలోని 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.హరి నారాయణ గురువారం కీలక తీర్పును వెల్లడించారు. నేరం నిరూపితమైన ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 2016 అక్టోబర్ 13 న చీడికాడ మండలం, అప్పలరాజుపురం సమీపంలోని త్రిషింగ్ ఫ్లోర్స్, చేపలచెరువు వద్ద సుమారు 300 కిలోల గంజాయిని అక్రమంగా నిల్వ ఉంచి, తరలించేందుకు సిద్ధంగా ఉన్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులు పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి పది ప్లాస్టిక్ బస్తాలలో తరలిస్తుండగా, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై జి.అప్పారావు వారి సిబ్బంది దాడి చేసి నిందితులను అరెస్ట్ చేశారు.?కోర్టు ద్వారా శిక్ష ఖరారైన నిందితులు (అందరూ చీడికాడ మండలం, బైలపూడి గ్రామానికి చెందినవారు.బొట్టా ఈశ్వరరావు,గోకాడ తాతబాబు,గోకాడ చెల్లి బాబు లపై ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ 20(ii)(si) ఆర్/ డబ్ల్యూ 8(సి) కింద నేరం రుజువు కావడంతో, న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో నిందితులు అదనంగా మరో 2 ఏళ్ల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రాసెక్యూషన్ తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ శచీపురుపల్లి సూర్యనారాయణ ని, పకడ్బందీగా దర్యాప్తు చేసిన నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై అప్పారావుని కోర్టు మానిటరింగ్ సెల్ చీడికాడ పోలీస్ సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ప్రత్యేకంగా అభినందించారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసుల కృషిని, న్యాయస్థానం వెలువరించిన ఈ కఠిన తీర్పును ఎస్పీ స్వాగతించారు.

## అమరావతి బిల్లు రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టం : ఎమ్మెల్యే గోవిందరావు



**పాతపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. లోక్‌సభలో అమరావతి బిల్లును ప్రవేశపెట్టడం రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాష్ట్రానికి ఏకైక పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. అమరావతి నిర్మాణం కేవలం పరిపాలనా రాజధాని స్థాపన మాత్రమే కాకుండా సమగ్ర అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని ఆయన అన్నారు. వేల ఎకరాల్లో ప్రణాళికాబద్ధంగా ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని వివరించారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుత్, ప్రభుత్వ భవనాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.వేల కోట్ల రూపాయల వ్యయంతో పలు ప్రాజెక్టులు అమలవుతున్నాయని, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వే కనెక్టివిటీ ద్వారా అమరావతిని ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధితో ఐటీ, పరిశ్రమలు, విద్యా, వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని, యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, రైతుల ప్రయోజనాలను కాపాడుతూ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గోవిందరావు విశ్వాసం వ్యక్తం చేశారు.మీడియా సమావేశం అనంతరం జై అమరావతి నినాదంతో రోడ్ షో నిర్వహించారు.తరువాత తెలుగుదేశం కార్యాలయం లో దీపాలు వెలిగించి ఆనందం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు

- కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ఫెయిల్



**ముంచంగి పుట్టు , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ముంచంగి పుట్టు మండలంలోనీ కర్రిముకి పుట్టు గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ సచివాలయాన్ని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయంలో మొత్తం 5 మంది సచివాలయ ఉద్యోగస్తులు ఉండగా సమయం ఉదయం 11:00 గంటలు అవుతున్న సరే,కేవలం ఇద్దరూ మాత్రమే సచివాలయంలో అందుబాటులో ఉండడంతో అసహనం వ్యక్తపరిచారు.ప్రజలకు అందుబాటులో ఉండకుండా,సమయపాలన పాటించని గ్రామ సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని,సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.గత వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో వేలాది పాఠశాలలు నాడు నేడు పేరుతో రూపురేఖలు మార్చామన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి విద్యాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు.నాడు నేడు కార్యక్రమంలో భాగంగా కర్రిముకి పుట్టు జిల్లా పరిషత్ పాఠశాల భవనం కన్స్ట్రక్షన్ చేయకుండా కేవలం పిల్లర్స్ వేసి అసంపూర్తిగా మధ్యలో ఆపేసి ఉండడంతో అసహనం వ్యక్తపరిచారు.కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ఫెయిల్ అయిందన్నారు.ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పాఠశాల భవనాన్ని పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు తెలిపారు.అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలను సంధించారు.ఈ కార్యక్రమంలో కర్రిముకి పుట్టు గ్రామ పంచాయతీ సూపర్ సర్పంచ్ గల్లెల అర్జున్ వైసీపీ అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సందడి.కొండబాబు గ్రామ సచివాలయ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచే అధికారుల చేతుల్లోకి పంచాయతీలు

### చింతపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీ ల్లో పరిపాలన మార్పు సర్పంచుల పదవీకాలం ముగింపు ప్రభావం



**చింతపల్లి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** చింతపల్లి మండలంలో గ్రామ పంచాయతీల పరిపాలనలో కీలక మార్పు చోటుచేసుకుంది. సర్పంచుల పదవీకాలం నేటితో అధికారికంగా ముగియడంతో, మండలంలోని మొత్తం 17 గ్రామ పంచాయతీల పరిపాలన బాధ్యతలు నేటి నుంచే ప్రభుత్వ అధికారుల చేతుల్లోకి మారాయి. కొత్త ఎన్నికలు జరిగే వరకు ఈ వ్యవస్థ కొనసాగనుంది.ఇప్పటి వరకు గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండిన ప్రజాప్రతినిధుల స్థానంలో ఇకపై అధికారులు కీలక పాత్ర పోషించనున్నారు. గ్రామాల్లో రోజువారీ పరిపాలన బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహించగా, మొత్తం వ్యవస్థపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షణ కొనసాగనుంది. అవసరాన్ని బట్టి రెవెన్యూ, జిల్లా స్థాయి అధికారులు కూడా పర్యవేక్షణలో భాగమవుతారు.గ్రామాల్లో ప్రజలకు అందే ప్రాథమిక సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ సరఫరా, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ శుభ్రత కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల అమలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.అయితే ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల వేగంపై ప్రభావం పడే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. కొత్త రహదారులు, డ్రైనేజీలు, భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు అనుమతులు, నిధుల మంజూరు వంటి అంశాల్లో కొంత ఆలస్యం ఏర్పడే అవకాశముందని భావిస్తున్నారు. ముఖ్య నిర్ణయాలు తీసుకునే అధికారాలు పరిమితమవుతాయి కాబట్టి, పెద్ద ప్రాజెక్టులు తాత్కాలికంగా నిలిచిపోయే పరిస్థితి తలెత్తవచ్చు.ఇక గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా అధికారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యాలయాల వద్ద సమస్యల స్వీకరణ, వినతిపత్రాల సమర్పణ వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో తాగునీటి కొరత, అంతర్గత రహదారుల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలపై ప్రజలు అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నట్లు సమాచారం.మరోవైపు, పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం అవసరమైతే కొన్ని పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించే అవకాశమూ ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. అధికారులు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గ్రామాల్లో పరిపాలన పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.సర్పంచుల పదవీకాలం ముగియడం నేపథ్యంలో గ్రామస్థాయిలో రాజకీయ చర్చలు కూడా వేగం పుంజుకుంటున్నాయి. త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎన్నికలు ప్రకటించిన వెంటనే గ్రామాల్లో రాజకీయ కార్యకలాపాలు ఉత్సాహంగా సాగనున్నాయి.మొత్తంగా, చింతపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధుల స్థానంలో అధికారుల ఆధ్వర్యంలో పరిపాలన ప్రారంభమైన ఈ పరిస్థితి, గ్రామాల అభివృద్ధి, ప్రజా సేవల అమలుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

## అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై ఎన్డీఏ నేతల హర్షం



**ఆనందపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** అమరావతి రాజధాని ప్రకటన బిల్లు ఆమోదం సందర్భంగా భీమిలి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం సూచనలు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆనందపురం మండలం వేములవలస జంక్షన్ సమీపంలోని కొత్త బ్రిడ్జి వద్ద నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లొడగల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ సురల సత్యవరప్రసాద్, సాడి ముత్యాలరెడ్డి, ఇల్లిపిల్లి సన్యాసిరావు, నిమ్మల అప్పలరాజు, బీఆర్‌బీ నాయుడు, మహంతి శివాజీ, శంకణ లక్ష్మణరావు, కోరాడ నవీన్, పోతన గోవిందు, చందుపరపు కుమార్, కంచరపు శ్రీను, మీసాల సత్యనారాయణ, మరుపిల్లి ప్రసాద్, మదవరావు, దొంతల శ్రీరామ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అమరావతి రాజధాని బిల్లు ఆమోదం రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## ఆర్ఎంపీల అభ్యున్నతికి టీడీ జనార్ధన్ కృషి

**ఆనందపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని ఆర్ఎంపీల అభ్యున్నతికి ప్రభుత్వ గుర్తింపు కల్పించాలని కోరుతూ, ఆర్ఎంపీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ఎంపీ సంఘాల రాష్ట్ర జేఏసీ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ. జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆనందపురం జోనల్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి అధికారిక గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని



నిరంతరం కృషి చేస్తున్న టీడీ జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్ఎంపీలు ఐక్యంగా ఉండి తమ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ సలహాదారులు కోన ప్రకాష్, మండల అధ్యక్షుడు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, మధురవాడ అధ్యక్షుడు కిరణ్, సూర్యనారాయణ, గొట్టుముక్కల రఘు, గౌరీ, వాసు, కార్యాలయ సిబ్బంది సరస్వతి, ప్రభుదాస్, జాన్ మోజెస్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మడుతూరులో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

**- పనులను ప్రారంభించిన జనసేన నాయకురాలు శ్రీవేణి**



**అచ్యుతాపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** మడుతూరు గ్రామంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ మరియు ఆజీవక మిషన్( వి బి జి రామ్ జి) ద్వారా ఉపాధి హామీ పథకం పనులను ఎలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్ సూచనలతో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి కూటమి నాయకులు ఉపాధిహామీ కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు,కొండకర్ల బ్యాంక్ డైరెక్టర్ శనివాడ సత్య రావు, కూటమి నాయకులు బలిరెడ్డి శ్రీనివాసరావు,పిల్లా వరలక్ష్మి శనివాడ చిన్ని ,నారాయణ రావు, నూకు నాయుడు,రమణ, ప్రేమ్ కుమార్ ,దేశం శెట్టి గోవింద, మరిసా సంజీవ్ ,నడుపూరు ప్రవీణ్ నరేష్ ,రాంబాబు వెల్లం శెట్టి శ్రీను ఫీల్డ్ అసిస్టెంట్ శశి తదితరులు పాల్గొన్నారు.

## జర్జుల సర్పంచ్ కు పంచాయతీ ప్రజలు ఘన సన్మానం

**ముంచంగి పుట్టు , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలోని జర్జుల పంచాయతీ పరిధి గ్రామాల మౌలిక సదుపాయాలు కల్పన అభివృద్ధికి కృషి చేసి ఐదు సంవత్సరాలకాలం పూర్తి అవడంతో సర్పంచ్ డి పోర్తిమను వైఎస్ ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు దంపతులకు స్థానిక ఎంపీటీసీ వంతినిబ విజయలక్ష్మి పంచాయతీ ప్రజలు గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ఐదేళ్లలో సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి పంచాయతీ పరిధి గ్రామాలలో మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతినిత్యం



పంచాయతీ ప్రజలకు అందుబాటు లో ఉంటే ప్రజాసేవకు అంకితమయ్యారని, ప్రజల వెన్నంటూ ఉండి ప్రజల కష్టం తెలుసుకొని ప్రత్యేక కష్టంలో తోడునీడగా మెలిగారని పలువురు కొనియాడారు.సభకు ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం పెట్టుకొని సర్పంచ్ గా గెలిపించి పంచాయతీ ప్రజలకు సేవ చేసుకొని భాగ్యం కల్పించిన పంచాయతీ ప్రజలకు, అలాగే పంచాయతీ అభివృద్ధికి, సహకరించిన, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులకు అనాధికారులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, కె సాధురం, కే నారాయణ , డి దోన లకు పంచాయతీ ప్రజలు సన్మానం చేశారు. అనంతరం పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక అధికారులు స్థానిక ఎంపీడీవో ధర్మారావు, డిప్యూటీ ఎంపీడీవోకు స్వాగతం పలుకుతూ దుస్సాలువతో సన్మానించారు. కార్యక్రమంలో బి రామారావు కే కృష్ణారావు జి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి, జి నీలకంఠం లతో పాటు సచివాలయ సిబ్బంది పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐ మల్లికార్జున రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**దేవరాపల్లి , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ):** దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్సై మల్లికార్జున రావు ఉద్యోగ పదవీ వివరమణ సన్మాన కార్యక్రమం గురువారం ఎస్సై వి,సత్య నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. మల్లికార్జున రావు ప్రస్తావన 1984వ సం, లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన మొదటిసారిగా విజయనగరం జిల్లాలో అమిటీ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా ఉద్యోగం జాయిన్ అయ్యే 2004వ సం వరకు వివిధ పోలీస్ స్టేషన్లో పని చేయడం జరిగింది. అనంతరం హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది విజయనగరం జిల్లా బొండపల్లి పోలీస్ స్టేషన్ లో విధులో జాయిన్ అయి అనంతరం 2008వ సం, లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొంది, 2018 సం,లో సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొంది విశాఖపట్నం రేంజ్ లో



అనకాపల్లి జిల్లాకు బదిలీ అయి సబ్బవరం పోలీస్ స్టేషన్ లో 2018 నుండి 2022 సం వరకు విధులు నిర్వహించి అనంతరం 2022 సం,లో దేవరాపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయి సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన అనంతరం 2026 మార్చి 31వ తేదీన దిగ్విజయంగా పదవీ విరమణ చేయడం జరిగిందని తెలిపారు. కే కోటపాడు సీఐ కే కృష్ణ, దేవరాపల్లి ఎస్సై వి సత్యనారాయణ ., ఏ కోడూరు ఎస్సై డి లక్ష్మి నారాయణ, సాలువాలతో కప్పి సత్కరించారు. దేవరాపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కోటపాడు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొని సత్కరించారు..

## క్షేత్ర స్థాయిలో ఎం.ఎస్.పి.లు,పోలీసు సిబ్బంది విధులే క్రియాశీలకం : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** నేర నియంత్రణకు క్షేత్ర స్థాయిలో మహిళా సంరక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు సిబ్బంది నిర్వహించే విధులే క్రియాశీలకమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,అన్నారు. గుర్ల పోలీసు స్టేషను లో నూతనంగా నిర్మించిన ఉమెన్ హెల్ప్ డెస్క్ , సిసి రోడ్డును మరియు వాహనముల కోసం నిర్మించిన రేకుల షెడ్ ను మరియు చీపురుపల్లి పోలీసు స్టేషను ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సిఐ కార్యాలయాన్ని ఎస్పీ ప్రారంభించారు.అనంతరం, మహిళా సంరక్షణపోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు స్టేషను సిబ్బందితో సమావేశమై, వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి దిశా నిర్దేశం చేసారు. పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు, వేద పండితులు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కు సాదరంగా స్వాగతం పలకగా, జిల్లా ఎస్పీ గుర్ల పోలీసు స్టేషను ప్రాంగణంలో నిర్మించిన ఉమెన్ హెల్ప్ డెస్క్, సిసి రోడ్డు, వాహనాల షెడ్డు, చీపురుపల్లిలో నిర్మించిన సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – పోలీసు స్టేషను ప్రాంగణంను అందంగా, ఆహ్లాదకరంగా, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గుర్ల పోలీసు స్టేషను ప్రాంగణంలో ఉమెన్ హెల్ప్ డెస్క్ ను, సిసి రోడ్డు, వాహనాల పార్కింగుషెడ్ ను మరియు చీపురుపల్లిలో నూతనంగా సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించామన్నారు.వీటిని పోలీసు అధికారులు,సిబ్బంది,ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. పోలీసు స్టేషను ప్రాంగణంను ఎప్పుడు పరిశుభ్రంగా, సుందరంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపైనే ఉందన్నారు.

# ఆదివాసీ సత్యాగ్రహ ర్యాలీ విజయవంతం చేద్దాం




**- ఆదివాసీ యువతకు భవిష్యత్తునిద్దాం**

**- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర**

**పెదబయలు, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** చదువుకున్న మన ఆదివాసి యువతకు ఉద్యోగ భవిష్యత్తునివ్వడానికి, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చెయ్యాలని, ఆదివాసి జెఏసి బృందం గత 145 రోజులుగా రాష్ట్రావ్యాప్తంగా ఏజెన్సి ప్రాంతాలలో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర నిర్వహించిందని, ఏప్రిల్ 3 న (146 వ రోజు) పాడేరులో భారీ ర్యాలీ నిర్వహించి మా ఆకాంక్షను తెలియజేయనుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షులు మసాడ ఈశ్వర రావు, అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టపులి శ్రీనివాస్ పడాల్ సంయుక్త ప్రకటనలో మీడియాకు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు, తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చడానికి ఉద్యోగాల కోసం కళ్ళకు ఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్న నిరుద్యోగులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, సామాజిక భాద్యత కలిగిన చైతన్యవంతులు ఈ ర్యాలీని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. జీవో నంబర్ 3 రద్దు చేస్తూ, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన సర్వ హక్కులకు గొడ్డలి పెట్టుగా పరిణామించిందని, ఈ విపత్తును ఎదుర్కోవడానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి నాయకత్వన నిర్విరామంగా గొప్ప కృషి జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్డ్ పేరా 5 (2) లో "షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం" చేసుకునే వెసులుబాటు కల్పించిందని, ప్రభుత్వం టిఏసి తీర్మానం ఆమోదించి త్వరగా చట్టం చేయాలని కోరారు. ?షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయలన్నది ఆదివాసుల డిమాండ్ తోపాటు, ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, ఈ హామీ నిజం కావాలన్న ఆకాంక్షను తన దృష్టికి తీసుకెళ్లాడానికి రాజకీయాలకు అతీతంగా అందరు కలిసి రావాలని కోరరు.?ఈ కార్యక్రమానికి , మాజీ గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పలాసి కృష్ణారావు, జేఏసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్తాడి తెల్లబాబు, ?జి.యస్.యు జిల్లా అధ్యక్షుడు మనుగురి బాబుజీ, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిదే మాధవ రావు, పార్థసారథి, ఆదివాసి నిరుద్యోగుల సభ్యులు దన్నేటి పలాసి శంకర్, ప్రశాంత్, చిరంజీవి పాల్గొన్నారు

## చింతపల్లి మండలంలోని పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**చింతపల్లి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, సభ్యుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 3 నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ అధికారులు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చింతపల్లి మండలంలోని పంచాయతీలకు నియమితులైన ప్రత్యేక అధికారులు వివరాలు ఇలా ఉన్నాయి: చౌడుపల్లె, తాజంగి తహసీల్దార్ కె. శంకర్ రావు శనివారం, తమ్మింగుల – జేఈఈ (ఆర్ డబ్ల్యూఎస్.) స్వర్ణలత చింతపల్లి, లోతుగెడ్డ, కొత్తపాలెం, అన్నవరం ఎంపీడీఓ సీతామహాలక్ష్మి గొంది పాకలు, లమ్మసింగి డిప్యూటీ ఎంపీడీఓ బి.ఏ.బి.ఎల్ మూర్తి పెదబరడ, బలపం మండల విద్యాశాఖ అధికారి పనసల బీవీవీ ప్రసాద్ కుడుము సారి, కిటుముల సీడీపీఓ సిహెచ్. శ్రీదేవి బెన్నవరం, యెర్రబొమ్మలు – వ్యవసాయ అధికారి టి. మధుసూదన్ రావు కొమ్మంగి ఏటిడబ్ల్యూఓ బి. జయ నాగలక్ష్మి. ఈ ప్రత్యేక అధికారులు ఏ పి పి ఆర్ చట్టం ప్రకారం పంచాయతీల పరిపాలన మరియు ఆర్థిక వ్యవహారాలను నిర్వహించనున్నారు.

## రాజధానిగా అమరావతి.. అచ్యుతాపురంలో సంబరాలు

**- కేకు కోసి సంబరాలు జరుపుకున్న కూటమి నేతలు**



**అచ్యుతాపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఏప్రిల్ 2 ఒక చారిత్రాత్మక రోజుగా నిలిచిపోతుందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ తో పాటుగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా రాజధాని విషయంలో నెలకొన్న ప్రశ్నకు నేడు పార్లమెంట్ తుది తీర్పు ఇచ్చి ఆమోదం తెలపడంచాలా సంతోషకర విషయం అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సగర్వంగా అమరావతి యే మా రాజధాని అని చెప్పుకోవచ్చాన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆనందంలో కూటమి నేతలు కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని బాణా సంచాలు కాల్చి సంబరం జరుపుకున్నారు. ఈ సంబరాల్లో ఎలమంచిలి కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్యం అరికట్టాలి ప్రజలను కాపాడాలి



**పరవాడ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** హిందూజా బొగ్గు లారీలు కాలుష్యం అరికట్టాలని, ఎన్టిపిసి ధూళి కాలుష్యం అరికట్టాలని, తాడి గ్రామం తరలించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలు కాలుష్యం వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని లంకెలపాలెం పరవాడ ప్రాంతంలో భారీ ఎత్తున రోడ్లు గుంతలు పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. అధిక లోడుతో నడుపుతున్న హిందుజ బొగ్గు లారీలు ఎన్టిపిసి ధూళి లారీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని వెంటనే తరలించాలని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి కాలుష్యంతో అల్లాడుతున్న మూల స్వయంవరం గ్రామం తరలించాలని కోరారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కు విమానం అందజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, టి అన్నపూర్ణ, గోపాలరావు, వరలక్ష్మి, నీలిమా, సత్యవతి, రమణమ్మ పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతి



**గొలుగొండ , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం లో అమరావతి ని రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన సందర్భంగా పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆనందోత్సాహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, దీపాలు వెలిగిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, బిజెపి సంపర్గా అభినయ కన్వీనర్ గాది శ్రీనివాసరావు, జోగంపేట మాజీ ప్రెసిడెంట్ సుర్ల బాబ్జి, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, నాయక బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లేటికుర్తి రమేష్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధితో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పిడుగు పాటుకు ఇద్దరి గాయాలు..ఒక ఆవు మృతి

**డుంబ్రిగుడ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** పిడుగు పాటుకు గురై ఇద్దరికి గాయాలు, ఒక ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని లైగండ పంచాయతీ సింధిపుట్టు గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం పశువులు కాపలకు వెళ్లి ఉండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అదే సమయంలో పశువుల కాపలకు వెళ్లిన కిల్లో ధనుర్జయి (50), గొల్లోరి మోనిమా (60) వైపు పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అవ్వగా ఒక ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు బాధితులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

**బాధితులను పరామర్శించిన ఎంపిటిసి రామారావు:** పిడుగు పాటుకు గురై ఇద్దరికి గాయాలు అయిన విషయం తెలుసుకున్న తూటంగి సెగ్మెంట్ ఎంపిటిసి సభ్యులు బురిడి రామారావు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి మనో ధైర్యాన్ని అందించారు. అలాగే ఒక ఆవు మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.

## ముగిసిన సర్పంచుల పదవీకాలం: ఘనంగా వీడ్కోలు పలికిన ఐదు మండలాలు




**పాతపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాత పట్నం. గ్రామీణ పరిపాలనలో కీలక ఘట్టం ముగిసింది. పాత పట్నం నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో గల గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం గురువారంతో (ఏప్రిల్ 2) అధికారికంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో సర్పంచులకు వీడ్కోలు సభలు నిర్వహించి, వారిని ఘనంగా సత్కరించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామ అభివృద్ధికి సర్పంచులు వెన్నెముకగా నిలిచారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగునీటి కాలువల ఆధు నీకరణ, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించడంలో ప్రత్యేక చొరవ, ప్రభుత్వ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో వీరు వారధిలా పనిచేశారు. పదవీకాలం ముగియడంతో గ్రామపంచాయతీల పరిపాలన బాధ్యతలు తాత్కాలికంగా ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఈ పరివర్తన సమయంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామ సర్పంచులు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉంటారు. ఇప్పుడు ప్రత్యేక అధికారుల పాలనలో కూడా అదే వేగంతో పనులు జరగడం అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలు గ్రామాలకు కొత్త నాయకత్వాన్ని అందించనున్నాయి. సరైన నాయకుడిని ఎన్నుకోవడం ద్వారానే గ్రామాల భవిష్యత్తు మారుతుందని, ప్రజలు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు, రాజకీయ విశ్లేషకులు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

# రైతు సంక్షేమమె కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తహసిల్దార్ భాస్కర అప్పారావు టిడిపి అధ్యక్షురాలు సన్యాసమ్మ**



**ముంచంగిపుట్టు, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ. అల్బీరు లో మండల తహసిల్దార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మీ భూమి మీ హక్కు కార్యక్రమం లో పాల్గొని, 35 మంది రైతులకు, నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు ఫోటోతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించి వారి గౌరవాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచారాని, భూములు రీ సర్వే పూర్తయిన రైతులకు కూటమి ప్రభుత్వం శాశ్వత పట్టాలను ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో ఉన్న పాస్ పుస్తకాలను పారదర్శకంగా ప్రభుత్వం రూపొందించి రైతులకు భరోసా ఇచ్చిందని , కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం రైతు ల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, తహసిల్దార్ భాస్కర అప్పారావు, మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాజాసింగి నిలకంఠం పాత్రో, రఘుపతి పడల్, మాకవరం పంచాయతీ అధ్యక్షుడు కోచో కామరాజు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా సెంట్రల్ కేఫ్ ప్రారంభం



**అచ్యుతాపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** చోడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ కేఫ్ ను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కొనుగోలుదారులను ఆకర్షించే విధంగా సెంట్రల్ కేఫ్ లు ఉన్నాయని ప్రగడ అన్నారు. చిన్న పెట్టుబడులతోనే అధిక ఆదాయం సంపాదించుకోవచ్చని ప్రగడ సూచించారు. ఈ ప్రారంభంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పీలా తులసీరామ్, కాంగ్రేసుల అప్పారావు, కర్రి వెంకటరమణ, కూని శెట్టి రమణ,కోయ్యా శ్రీనివాస్ యాదవ్,పవన్ విజయ్,పల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి మీ హక్కు పట్టాలు పంపిణీ చేసిన ఆర్డిఓ లోకేష్



**పెదబయలు, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఈ సర్వే అనంతరం ప్రభుత్వం రాజముద్రతో తయారుచేసిన పట్టారు పాస్ పుస్తకాలను ఆర్డిఓ లోకేష్ గురువారం పంపిణీ చేశారు. అల్లూరి జిల్లా పెదబయలు మండలం బొండా పల్లి పంచాయతీ రెవెన్యూ గొడ్డిపుట్టు లో సర్పంచ్ మత్యరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రీ సర్వే నిర్వహించిన అదే గ్రామానికి చెందిన 48 మందికి శాశ్వతంగా భూమి హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ త్రినాధ్ రేవునేని, ఇన్స్పెక్టర్ పూర్ణయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య, ఉపాధ్యక్షులు కొర్ర రాజారావు, పీస కమిటీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

**- మండల విద్యాశాఖ అధికారి వి వి ఈశ్వరరావు**



**దేవరాపల్లి , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. గత నెల16వ తేదీన ప్రారంభమైన నేటితో ముగిసాయని మండల విద్యాశాఖ అధికారి వి.వి ఈశ్వరరావు తెలిపారు. దేవరాపల్లి, తెనుగుపూడి రెండు పరీక్ష కేంద్రాల్లో 490 మంది విద్యార్థులు పరీక్ష రాసారన్నారు . అలాగే ఒకేషనల్ లో 198 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పగడ్బందీ ఏర్పాట్లతో పాటు పోలీసులు పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించారు. ఎటువంటి అ వాంఛనీయ సంఘ టనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

## మాజీ సైనికుడికి ఘన సత్కారం చేసిన కేఎన్ఆర్



**దేవరాపల్లి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** మండలంలో బోయిల కింతాడ గ్రామంలో కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ సైనిక ఉద్యోగికి ఘన సత్కారం జరిగినది గ్రామానికి చెందిన పెంటకోట గణేష్ ఆర్మీలో 15 సంవత్సరాలుగా సర్వీస్ చేసి పదవీ బాధ్యత నిర్వహించి విరమణ చేసి తిరిగి స్వగ్రామం వచ్చినందున గ్రామస్తుల సమక్షంలో గురువారం పౌర సత్కారం చేయడమైనది. అనంతరం వారి యొక్క సేవలు గ్రామానికి వారి కుటుంబానికి అందిస్తారని కోరుకుంటూ ఈ పౌర సత్కారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజక వర్గ తెలుగు రైతు కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4 న చింతపల్లి ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్ష



**అల్లూరి సీతారామరాజు జిల్లా: చింతపలి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 4వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసిన విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్ మరియు ఆధార్ కార్డ్ తీసుకుని, వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 9 గంటలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుంది అని ఆయన వెల్లడించారు.

## ప్రజా రాజధాని అమరావతి కి చట్టబద్ధత పై హర్షాతిరేకాలు

**- చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**చోడవరం , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 2, ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్రత కల్పిస్తూ పార్లమెంటు లో బిల్లు పాస్ అయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది, సి.ఎం. చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు అభినందనలు తెలియజేస్తూ చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు జంక్షన్ నుంచి గవర్నమెంట్ కాలేజ్ వరకు బైక్స్ తో ర్యాలీ నిర్వహించి బాణ సంచా కాల్చి విజయోత్సవాలు జరిపారు.

# సీసీ రోడ్డుపై బాత్రూం నిర్మాణం..అయినా స్పందించరేం!?

## - కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన స్పందన లేదంటున్న బాధితులు!?



**అనకాపల్లి/ చీడికాడ, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ నిధులతో నిర్మించిన వీధి సిసి రోడ్డుపై బాత్రూం నిర్మాణానికి పనులు చేపట్టిన అధికారులు స్పందించకపోవడంలో గల ఆంతర్యం అంత చిక్కడం లేదు. గ్రామాల్లో ప్రజలకు వీలుగా వీధుల్లో సిసి రోడ్లను ప్రభుత్వాలు నిర్మిస్తూ ఉంటాయి. ప్రభుత్వం నిబంధన ప్రకారం ఆ రోడ్లను ధ్వంసం చేయటం కానీ, రోడ్లపై నిర్మాణాలు చేపట్టటం కానీ జరపరాదు. అట్లా జరిపినట్లయితే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంటుంది. కానీ మారుమూల గ్రామాల్లో రోడ్లను ఆక్రమించి నిర్మాణాల చేపడుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని చీడిపల్లి పంచాయతీ శివారు ఎన్ కొత్తూరు గ్రామంలో సుమారు 15 ఏళ్ల క్రితం ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు నిర్మించారు. అందరికీ రాకపోకలకు వీలుగా ఉన్న ఆ రహదారిని గ్రామానికి చెందిన పెనగంటి సత్తిబాబు అనే వ్యక్తి రోడ్డుపై బాత్రూం నిర్మించేందుకు ప్రయత్నాలు చేపడుతున్నాడని గ్రామానికి చెందిన గుల్లిపల్లి సన్నీ బాబు అనే వ్యక్తి అధికారులకు, పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శి చర్చించుకోమని చెప్పడం గమనార్హం. ప్రజలకు ఉపయోగాలు ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిసి రోడ్డుపై బాత్రూం నిర్మించడంపై చర్యలు తీసుకోవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిర్మాణదారుడు చోటామోటా నాయకుల సహకారంతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చే నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని. అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సన్నీ బాబు తెలిపారు. అధికారుల స్పందించుకుంటే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# అభివృద్ధి పథంలో తర్లువాడ పంచాయతీ..!!

## సర్పంచ్ బిఆర్బి పై ప్రశంసల జల్లు



**ఆనందపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని తర్లువాడ గ్రామ పంచాయతీ అభివృద్ధి పథం లో సుస్థిరమైన అడుగులు వేసుకుంటూ ఆదర్శ పంచాయతీగా గుర్తింపు పొందింది. గత ఐదేళ్లుగా సర్పంచ్‌గా సేవలందించిన బిర్బి నాయుడు పదవీకాలం నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పంచాయతీ ప్రతినిధులు, కార్యకర్తలు ఆయనకు ఘన సత్కారం నిర్వహిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గ్రామాభివృద్ధినే పరమ లక్ష్యంగా స్వీకరించి బిర్బి నాయుడు తన పదవీకాలమంతా శ్రమించారు. గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతుల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా సమన్వయంతో కృషి చేయడం ద్వారా గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు.పదవి పరిమితులను దాటి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బిర్బి నాయుడు "ప్రజల సర్పంచ్"గా ఖ్యాతి పొందారు. గ్రామాభివృద్ధి విషయంలో ఆయన చూపిన చొరవ, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసే నాయకత్వ లక్షణాలు స్థానికుల విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.

"మా ఊరి సమస్యలను సొంత సమస్యలుగా భావించి పరిష్కరించిన నాయకుడు బిర్బి నాయుడు" అని గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా పంచాయతీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిర్బి నాయుడు మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవే తన జీవిత ధ్యేయంగా కొనసాగిస్తానని తెలిపారు. సర్పంచ్‌గా తనకు సంపూర్ణ సహకారం అందించిన పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అనుచరులు, గ్రామ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి పట్ల తన కట్టుబాటు భవిష్యత్తులోనూ యథాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# పేదరిక నివారణలో దివిస్ కృషికి పి4 మార్గదర్శిలో ప్రథమ స్థానం

**భీమునిపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో పేదరిక నివారణకు సి ఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇవ్వడమే గాక పలు సంస్థలు చేసిన కృషికి జిల్లా స్థాయిలో అవార్డులు అందించారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా పి4 ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి చేసుకున్నందున మొదటి సంవత్సర విజయోత్సవ వేడుకను విశాఖపట్నం కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో పేదరిక నివారణకు కృషి చేసిన సంస్థలలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చిప్పాడ కంపెనీ మార్గదర్శి గా ప్రథమ స్థానంలో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా దివిస్ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను వైయస్ కోటేశ్వరావు కు అందించారు. ఈ సమావేశంలో దివిస్ సంస్థ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల



అభిప్రాయాలు స్వయంగా తెలుసుకొని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా దివిస్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. దివిస్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దివిస్ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి, వివిధ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనకు, గ్రామ స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, మహిళల కొరకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశానికి ప్రభుత్వ పెద్దలు అధికారులు వివిధ సంస్థల ప్రతినిధులు, మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు, దివిస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం

## ఆత్మీయంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**వి. మాడుగుల, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** మండలంలోని 29 గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ తాలపురెడ్డి రాజారామ్ అధ్యక్షతన, ఎంపీడీఓ కె. అప్పారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం సర్పంచులు చేసిన కృషిని అభినందించారు. పదవీకాలం ముగిసినా ప్రజలతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, గ్రామ ప్రగతికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీపీ కలిసి 29 మంది సర్పంచ్ దంపతులను శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ప్రజా సేవలో కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో కీలకమని, అందుకే సర్పంచులతో పాటు వారి జీవన భాగస్వాములను కూడా గౌరవించుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు పాల్గొన్నారు. తమ సేవలను గుర్తించి, సముచిత గౌరవం కల్పించినందుకు సర్పంచులు ఎమ్మెల్యే మరియు మండల పరిషత్ వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సేవలతో సంతృప్తి..చింతపల్లి మాజీ సర్పంచ్ పుష్పలత



**చింతపలి, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు కృషి చేసిన దురియా పుష్పాలత పదవీకాలం గురువారం (ఏప్రిల్2) ముగిసింది. ఐదేళ్ల ఈ ప్రయాణం సేవ, సవాళ్లు, సంతృప్తి కలగలిపిన ఒక భావోద్వేగ అధ్యాయంగా నిలిచింది.తన పదవీకాలంలో గ్రామంలోని పలు సమస్యలను గుర్తించి, ప్రజల సహకారంతో పరిష్కరించే దిశగా పుష్పలత ముందడుగు వేశారు. గూనలంక, అంతర్ల గ్రామాల్లో నూతులకు పైకప్పులు లేకపోవడంతో అవి అస్వచ్ఛంగా మారుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నూతులపై మెష్‌లు ఏర్పాటు చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు చేపట్టారు.చింతపల్లి ప్రధాన స్మశాన వాటికలో చెట్లు, తుప్పలతో మార్గం లేకపోవడంతో అక్కడ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, ప్రజలు సులభంగా వెళ్లేలా సౌకర్యం కల్పించారు. గడపరాయి గ్రామంలో మంచినీటి కోసం వెళ్లే మార్గాలు బురదమయంగా ఉండటంతో వాటిని సీసీ రోడ్లుగా మార్చడం జరిగింది. అలాగే కందులగాది గ్రామంలో 20 వేలు మరియు 10 వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకులను నిర్మించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. చింతపల్లికి చాలా కాలంగా తీరని కలగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్యలతో పార్లమెంట్ సభ్యురాలిని కలిసి నిధులు, స్థలం మంజూరు చేయించి పనులు ప్రారంభించడం కూడా ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది.రోడ్ల విస్తరణలో భాగంగా ప్రజల పక్షాన నిలబడి, అధికారులతో చర్చించి, రహదారులు భవనాల శాఖ పరిధిలో ఉన్న దుకాణాలను ప్రజలే స్వచ్ఛందంగా తొలగించుకునేలా చైతన్యం కల్పించడం ద్వారా ప్రశాంత వాతావరణం ఏర్పడేలా కృషి చేశారు.పదవీకాలం ముగిసిన సందర్భంగా పుష్పలత భావోద్వేగంతో మాట్లాడుతూ, “గెలిచిన నాటి నుండి నేటి వరకు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకారంతోనే ఈ అభివృద్ధి పనులు చేయగలిగాను అన్నారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి కి మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రస్తుత ఎమ్మెల్యే విశ్వేశ్వర రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల అధికారులు, నాయకులు, పత్రికా సహోదరులు, పంచాయతీ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు” తెలిపారు.అంతేకాక, “చింతపల్లి గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నిక కావడం తన అదృష్టం అని. కొన్ని అనివార్య కారణాల వల్ల మరికొన్ని పనులు పూర్తి చేయలేకపోయాం అనే బాధ ఉందన్నారు ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మిగిలిన అన్ని పనులు పూర్తి చేస్తాను” అని భావోద్వేగంగా పేర్కొన్నారు.పదవి ముగిసినా, ప్రజల హృదయాల్లో ఆమెకు ఉన్న స్థానం మాత్రం అలాగే కొనసాగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## పకడ్బందీ గా వేసవి కార్యచరణ ప్రణాళిక అమలు చెయ్యాలి

**అనకాపల్లి , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** వేసవి దృష్ట్యా జిల్లా లో త్రాగు నీరు సమస్య లేకుండా పకడ్బందీ గా వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మరియు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ ( డి ఆర్ సి ) సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. త్రాగు నీరు, ఎల్ నినో, విద్యుత్, రహదారులు, మున్సిపాల్ శాఖల పై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ల తో కలిసి ఇంచార్జి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా జిల్లాలో త్రాగు నీరు సమస్య లేకుండా పక్క ప్రణాళిక తో అమలు చెయ్యాలన్నారు. జిల్లాలో కనీసం ఒక్క గ్రామం లో కూడ త్రాగు నీటి కొరత రాకుండా చర్యలు తీసుకువాలన్నారు. ఎల్ నినో ప్రభావం మన జిల్లాలో ఉంటుంది గనుక సంబందించిన శాఖ ల వారు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా అధికారు లందరు సమన్వయం చేసుకొని స్వర్ణంధ్ర 2047 లక్ష్య సాధనకై కృషి చెయ్యాలన్నారు. ఇటీవల నక్కపల్లి లో ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘన విజయం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరికీ ధన్యవాదాలన్నారు. బడ్జెట్ ఔట్ రీచ్ కార్యక్రమంలో చర్చించిన మేరకు అవగాహన కల్పించండి. రాష్ట్రాన్ని 2047 లక్ష్యంతో పాలన సాగిస్తున్నామన్నారు. అధికారులు కూడా బాగా పని చేయాలి, ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పని చేయాలి. పొరుగు రాష్ట్రాలలో పోలిస్తే మన రాష్ట్ర తలసారి ఆదాయం తక్కువ ఉందన్నారు.

తలసారి ఆదాయం లో అనకాపల్లి జిల్లా మరింత వెనుకబడి ఉందన్నారు. జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగంలోకి తీసురావాలన్నారు. జిల్లాలో రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాను వ్యవసాయ రంగం తోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపే విధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక పార్క్ లు ఏర్పాటు చేసి ఔత్సాహిక పారిశ్రమిక వేత్తలతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు ర్యాలీ జయప్రదం చేయండి



**ముంచింగి పుట్టు , ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు సందర్భంగా పాడేరు నిర్వహించనున్న ర్యాలీ జయప్రదం చేయాలని ఆదివాసి సంఘం నేతలు కోరారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు పాడేరు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివాసుల కోసం జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయంగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం తెస్తామని హామీ ఇచ్చి నేటి వరకు చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 9 నవంబర్ 2025 పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలం కోటారిగుమ్మ గ్రామంలో మొదలైన ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో 145 రోజులు పూర్తి చేసి పాడేరు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 3,2026 శుక్రవారం నాడు ర్యాలీతో ముగింపు జరుగుతుంది. ఈ ర్యాలీలో రాజకీయాలకతీతంగా నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఆదివాసి మేధావులు ,ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగస్తులు, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని,ఆదివాసి హక్కుల కోసం జరుగుతున్నటువంటి ఉద్యమాలలో ఆదివాసి యువత చూసి చూడనట్టు మాకెందుకులే ఎవరో చేస్తారు అన్న ధోరణిలో ఉండడం ఎంతవరకు సమంజసమని, ఆదివాసి హక్కుల కోసం ఆదివాసి సమాజ భవిష్యత్ తరాల కోసం జరుగుతున్నటువంటి ఆదివాసి ఉద్యమాలలో ఆదివాసి యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆదివాసి జేఏసీ నాయకులు పిలుపునిస్తున్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పూజారి సురేష్ కుమార్, పోయిభ నాగార్జున, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు, ముఖి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచ్ ల పదవీకాలం - తెరపైకి ప్రత్యేక అధికారులు




**ఆనందపురం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం-1994లోని సెక్షన్ 143 ప్రకారం గ్రామ పంచాయతీల నిర్వహణలో పరిపాలనా అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతూ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధ్రప్రసాద్, ఐఏఎస్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2, 2026తో ముగియనున్న నేపథ్యంలో, ఆయా గ్రామ పంచాయతీల పరిపాలన కొనసాగించేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, పంచాయతీల పరిపాలనా వ్యవస్థలో నిరంతరతను కొనసాగించేందుకు సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు. సభ్యులు, సర్పంచ్‌లు ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించే వరకు ఈ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల పరిపాలనా అధికారాలు వినియోగిస్తూ విధులు నిర్వర్తించనున్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 3, 2026 నుండి ఈ నియామకాలు అమల్లోకి రానున్నాయి. ఆయా గ్రామ పంచాయతీలకు నియమితులైన అధికారులు అదే తేదీన బాధ్యతలు స్వీకరించి వెంటనే జిల్లా పరిపాలనకు నివేదిక సమర్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు తహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, వ్యవసాయ అధికారి తదితర అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు.గ్రామ పంచాయతీల పరిపాలనలో నిరంతరతను కొనసాగించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు అంతరాయం లేకుండా కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు జిల్లా పరిపాలన వర్గాలు వెల్లడించాయి.

# 'లివ్ ఇట్ లార్జ్' కాంపైన్‌ను ప్రారంభించిన సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్




**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** సీగ్రామ్ వారి రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తమ కొత్త బ్రాండ్ కాంపైన్, లివ్ ఇట్ లార్జ్ ప్రారంభోత్సవం గురించి ప్రకటించింది. బ్రాండ్ యొక్క ప్రయాణంలో గణనీయమైన అభివృద్ధిని సూచిస్తూ, ఈ కాంపైన్ విజయానికి దారితీసే మార్గాలను పునర్నిర్వచించడానికి కృషి చేసే నేటి తరం జనరేషన్ లార్జ్ యొక్క నిర్భయమైన మరియు వ్యక్తీకరించే ధోరణిని సజీవంగా చూపించింది. రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, బాద్షా, సిద్ధార్థ మల్హోత్రా, నాగ చైతన్య, మరియు పాయల్ ధరే వంటి దిగ్గజాల మిశ్రమం కాంపైన్ లో కనిపిస్తారు, ప్రతి ఒక్కరు బ్రాండ్ యొక్క లివ్ ఇట్ లార్జ్ సిద్ధాంతం యొక్క నిర్భయమైన ధోరణి మరియు ఆత్మవిశ్వాసంతో కూడిన స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచారు. ఆధునిక భారతదేశపు ఆకర్షణీయమైన సంబరం యొక్క 'ల్యాండ్ ఆఫ్ లార్జ్' నేపథ్యంలో రూపొందించబడిన ఈ కాంపైన్ భారతదేశంలోని ప్రతి ప్రాంతం తమదైన సంస్కృతిక దృష్టితో 'లివింగ్ ఇట్ లార్జ్' ఎలా జీవిస్తుందో ప్రదర్శించడానికి వివిధ ప్రాంతాల ద్వారా ప్రయాణిస్తుంది : దీనిలో భాగంగా ఉత్తర భారతదేశపు స్టైల్ నుండి దక్షిణ భారతదేశంలో టెక్ మరియు సంబరాల మిశ్రమం, తూర్పులో సంగీతం మరియు పశ్చిమంలో గ్రామీణ వైభవం వరకు ఉంటుంది. ఇక్కడ వైభవంగా జీవించడమే ఏకైక మార్గం అనే సాహసోపేతమైన నమ్మకానికి ప్రతి క్షణం ప్రతిరూపంగా నిలిచింది. తాజా, ఆకర్షణీయమైన, మరియు సాంస్కృతికంగా సూక్ష్మమైన దృష్టి ద్వారా ఆధునిక భారతదేశం యొక్క సారాంశాన్ని ఫిల్మ్ ప్రదర్శిస్తుంది, పెద్ద కలలు కనండి మరియు వైభవంగా జీవించండి అని దేశాన్ని ప్రేరేపించడాన్ని కొనసాగించే బ్రాండ్ గా రాయల్ స్టాగ్ స్థానాన్ని పునః శక్తివంతం చేస్తోంది. ఈ విభిన్నమైన ప్రాంతీయ సంబరాలు ద్వారా, ఈ కాంపైన్ ఫిల్మ్ బ్రాండ్ యొక్క నినాదం– "ఇక్కడ కేవలం వైభవం మాత్రమే ఉంటుంది ( యహా బస్ లార్జ్ చల్తా హై) "– వాస్తవం చేసింది– భారతదేశపు న్యూ జనరేషన్– జనరేషన్ లార్జ్ యొక్క నిరంతర ఉత్సాహం మరియు ఆశావాదం చూపిస్తుంది. దీనిలో లక్ష్యం ఎన్నో రూపాలను తీసుకుంటుంది మరియు విజయం అనేది కేవలం ఒక మార్గానికి పరిమితం కాదు. ప్రేరణ కోసం రాయల్ స్టాగ్ ఒక ప్రేరేపకం బాధ్యతవహించింది, తాము ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, మరియు తాము సాధించవలసిన కలల్ని అనుసరించడానికి లక్షలాదిమంది ప్రజలను ప్రోత్సహిస్తోంది. జనరేషన్ లార్జ్ కి కాంపైన్ చేరుకుని మరియు హృదయానికి తాకేలా నిర్ధారించడానికి కాంపైన్ టివి, డిజిటల్, ప్రింట్ మరియు ఓ ఓ హెచ్ లో అత్యంత ప్రభావవంతమైన, 360 డిగ్రీల ప్రచారం ద్వారా మరింత శక్తివంతం చేయబడుతుందని దేబాశ్రీ దాస్ గుప్తా, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా చెప్పారు

## 20 ఏళ్ల అనంతరం ఇంటికి చేరిన వ్యక్తి

### - సంబరాలు చేసుకున్న కుటుంబీకులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 20 ఏళ్ల తన కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయిన ఓ వ్యక్తి తిరిగి రావడంతో ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. విశాఖ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2005వ సంవత్సరంలో అల్లిపురం నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలో ఉండే చాపర్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనానికి తిరుపతి వెళ్లారు. అక్కడ సత్యనారాయణ మానసిక స్థితి బాగాలేక కుటుంబాన్ని వీడి తప్పించుకు తిరగడంతో, అప్పటి నుంచి సత్యనారాయణ కోసం కుటుంబ సభ్యులు గాలిస్తూనే ఉన్నారు. సత్యనారాయణ పోలీస్ కమిషనరేట్ ప్రాంతంలో ఒంటరిగా తిరగడాన్ని గుర్తించిన పోలీసులు టివిఎస్ఆర్ కాంప్లెక్స్ లోని ఉన్న నిరాశ్రయుల గృహానికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు టూటౌన్ పోలీసులను సంప్రదించారు. పూర్తి వివరాలను సేకరించిన సీఐ ఎర్రం నాయుడు పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ 1 విజయ్ మణికంఠ నేతృత్వంలో ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ వీవీ సీఎం ఎర్రం నాయుడు, సత్యనారాయణను ఆయన కుమారుడు మణికంఠకు గురువారం సాయంత్రం అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ ఎర్రం నాయుడు, కానిస్టేబుల్ ఈతలకోట నారాయణరావు చేసిన కృషిని పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీ లు ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులు కూడా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా కలిసి.. సమస్యల తోరణం అందించి





**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అబిశిక్ట్ కిషోర్ ను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం మర్యాదపూర్వక కలిశారు.. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ముఖ్యంగా దళితుల భూములు కబ్జాపై మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరగా చెయ్యాలని చర్చించారు.కలిసినవారిలో యం. చంటి, కేజీహెచ్ ఆర్ ఎం. ఓ బంగారయ్య, అనకాపల్లి జిల్లా డివియంసి సభ్యులు ఎం. రాజు, తట్టా రాజు ఉన్నారు.

## గంగవరం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

### - మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా



**విశాఖపట్నం, ఏప్రిల్ 02 ( మనం న్యూస్ ) :** గాజువాక నియోజక వర్గం గంగవరంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిస్థితులు, విద్యాబోధనపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సరిగా లేకపోతే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకుతెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. భోజనం సిద్ధమైన తరువాత ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించి, సరైనదని నిర్ధారించిన తర్వాతే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు.

అదేవిధంగా, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా లీప్ యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని పల్లా సూచించారు. విద్యార్థుల భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, ఫిర్యాదులు లీప్ యాప్ ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఐవీఆర్ఎస్ ద్వారా కూడా తరచూ తల్లిదండ్రుల ఫీడ్‌బ్యాక్ సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం లేదా ఎటువంటి తప్పిదం జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాఠశాలలో విద్యాబోధన తీరు, హాజరు వివరాలు, మౌలిక వసతులు, పరిశుభ్రతపై కూడా పల్లా సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్యను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే నాణ్యతతో కూడిన విద్య, సదుపాయాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.